Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 25, 2024 | సంపుటి - 20 | సంచిక 87 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## దేశవ్యాప్తంగా క్రిస్మస్ శోభ

**పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత**

**ఒక్కోదేశంలో ఒక్కోలా పండగ నిర్వహణ**



హైదరాబాద్ : క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగలకన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. 2లో

## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం



హైదరాబాద్ : భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. 2లో

## ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

**తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక**

**యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి**



**ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు.**

హైదరాబాద్ : ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు - శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన' నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవింద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడు కిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ ధైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్ లో అంతర్యుద్ధం జరుగుతోం దని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటు న్నాయని అన్నారు. ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకో వట్లేదని ప్రశ్నించారు. 2లో

## పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్

**సోషల్ మీడియా ప్రచారాలను కొట్టేసిన ట్రాఫిక్ పోలీసులు**



హైదరాబాద్ : పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్ అంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న మేసేజ్‌లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. ఆ మేసేజ్ లు నకిలీవని, సిటిజన్లు ఎవరూ నమ్మొద్దు.. వాటిని షేర్ చేయొద్దని స్పష్టం చేశారు. 2లో

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి**

- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించి నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు.**

హైదరాబాద్ : హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో

## ముగిసిన అల్లు అర్జున్ విచారణ

**తండ్రి అరవింద్‌తోకలసి హాజరు**

**అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు**

**మళ్లీ పిలిస్తే అందుబాటులో ఉండాలన్న పోలీసులు**



హైదరాబాద్ : చిక్కడ పల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీ సులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలు స్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు 2లో

## నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

**కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన**

**ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడి**



2లో

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు

**మాజీ మంత్రి కేటీఆర్**



హైదరాబాద్ : ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకర కాయ.. కొసిరింది గుమ్మడి కాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. 2లో

## అసలు రైతులకే రైతుభరోసా వర్తింపు


**పంటలు వేసిన వారి ఆధారంగా చెల్లింపులు**

**మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు**



ములుగు : అసలుసిసలు రైతులకే పథకం అంటూ..రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన సీతక్క.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింది 2లో

## ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర



**ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్**

న్యూఢిల్లీ : ధరలు పెరుగుతున్నా పట్టించుకొవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బం దులు పడుతుంటే ప్రభుత్వం కుంభ కర్ణుడిలా నిద్ర పోతోందంటూ విమర్శలు చేశారు. 2లో

## అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ



**ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహంనుంచి కలెక్టరేట్ వరకు నిరసన**

**అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్**

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్ కుమార్, వీహెచ్, రోహిన్‌రె డ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు.

హైదరాబాద్ : ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగం గా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భ ంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మిగతా 2లో

# దేశవ్యాప్తంగా క్రిస్మస్ శోభ

కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు. ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. ఐర్లాండ్‌లో పిల్లలు క్రిస్మస్‌ను వేరే తీరులో జరుపుకుంటారు. ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు తమ పడక గది కిటికీ పక్కన షూ పెట్టి నిద్రపోతారు. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకుముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని 'ఉలే లాడ్స్' అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మలతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న 'లా బెఫానా', 'క్రిస్మస్ విచ్' రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్స్‌తో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, చాకెట్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీసు రకరకాలుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ.రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మస్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు. ట్రీ చుట్టూ రంగు రంగుల లైట్లు అమర్చి వెలుగులతో మెరిసిపోయేలా తయారు చేస్తారు. జపాన్‌లో అయితే క్రిస్మస్‌కు హాలిడే కూడా ఉండదు. అయినా.. అక్కడివాళ్లందరు ఈ పండుగను ఎంతో సరదాగా జరుపుకుంటారు. వీళ్లు క్రిస్మ స్ ట్రీకి అలంకరణగా ఓరిగామి బర్డ్స్ ని వాడతారు. ఈ బర్డ్స్ ని పేపర్‌తో తయారుచేస్తారు. బుల్లి పిట్టల్లాగా ఉండే ఈ బర్డ్స్ ని ఇంట్లోనే తయారు చేస్కోవచ్చు. ఉక్రెయిన్‌లో క్రిస్మస్ వేడుకల్లో అలంకరణ జోష్ బాగా ఉంటుంది. అవి అమెరికాలో జరుపుకునే హాలోవీన్ అలంకరణకు దగ్గరగా ఉంటాయి. అంతేకాదు. క్రిస్మస్ ట్రీలను సాలెగూళ్లతో ఎంతో అందంగా అలంకరిస్తారు. ఇవి మిగతా క్రిస్మస్ ట్రీస్ కన్నా చాలా భిన్నంగా ఉంటాయి. సాలెగూళ్లతో అలంకరించే సంప్రదాయానికి అక్కడి జానపద కథ కారణమని చెబుతారు.

# శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం

విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోక్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

## ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేంద్రప్రభుత్వం ధరలను నియంత్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

### రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు

### కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ

హైదరాబాద్ : కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టార్గెట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు.

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

## ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు. భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విదానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్దాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

# ముగిసిన అల్లు అర్జున్ విచారణ

రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా.. అల్లు అర్జున్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్టు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. ఈ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే అల్లు అర్జున్ కేసు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే గాక.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం నాడు చిక్కడపల్లి పోలీసులు.. హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలను కుంటున్నాయని ఆరోపిపంచారు. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని.. పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడిన వారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారంటూ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొంటానని ప్రకటించారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

### మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

### విచారణ జనవరి 7కు వాయిదా

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది. అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

### సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ :ఎన్నికల పక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల పక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

న్యూఢిల్లీ : 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు.

# పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్

ఫేక్ మేసేజ్ లో హైదరాబాద్ లో పెండింగ్ లో ఉన్న వెహికల్ చలాన్లపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు రాసి ఉంది.. బైక్ లపై 80 శాతం తగ్గింపు, కార్లపై 60 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ ఆఫర్ డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 10 వరకు చెల్లుబాటు అవుతుందని తప్పుడు ప్రచారం సాగుతోంది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు స్పందిస్తూ ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్ట్ డిపార్ట్ మెంట్ నుంచి వచ్చింది కాదని.తప్పుడు ప్రచారం.. ఎవరూ నమ్మొద్దు అని ట్వీట్ లో స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ డిపార్టుమెంట్ వాహనదారులకు డిస్కౌంట్ ఆఫర్లను అందించింది. 2023 డిసెంబర్ లో ప్రకటించి 2024 ఫిబ్రవరి 15న ఆఫర్ ను ముగించింది. అదే విధంగా 2022 మార్చిలో కూడా ప్రకటించింది. 2022 మార్చి 31 నుంచి ఏప్రిల్14 వరకు ఈ ట్రాఫిక్ చలాన్ ఆఫర్ ను అందించబడింది. ఇలాంటి ఫేక్ న్యూస్ ఎవరూ నమ్మొద్దు.. షేర్ చేయొద్దు.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

# అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

# నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

భోపాల్ : ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 25న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్‌లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కలను సాకారం చేసేందుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కరువు పీడిత బుందేల్‌ఖండ్ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ కింద పన్నా టైగర్ రిజర్వ్‌లోని కెన్ నదిపై 77 మీటర్ల ఎత్తు మరియు 2.13 కిలోమీటర్ల పొడవు గల దౌధన్ ఆనకట్ట, రెండు సొరంగాలు నిర్మించనున్నారు. డ్యాంలో 2,853 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు నిల్వ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ప్రధాని మోడీ సమక్షంలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి మంత్రి త్రైపాక్షిక అవగాహన ఒప్పందం జరిగింది. మార్చి 22, 2021న సంతకాలు చేసుకున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు

కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# అసలు రైతులకే రైతుభరోసా వర్తింపు

ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు. రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క పై విధంగా కామెంట్స్ చేశారు.

# క్రిస్టియన్‌ల అభ్యున్నతికి ప్రభుత్వ తోడ్పాటు

## •ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. ముందుగా క్రిస్టియన్ సోదరులు ఎమ్మెల్యే విజయరమణ రావు గారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న చర్చిల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రత్యేకంగా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** నారాయణ పాఠశాలల జివిఎం గోపాల్ రెడ్డి ఆదేశాలతో ఏజీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ ఏ రజిని మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ యేసు క్రీస్తు యొక్క జన్మను గుర్తించే రోజు. క్రైస్తవ ధర్మం ప్రకారం, యేసు క్రీస్తు దేవుని కుమారుడు, పాపాలను మన్నించి మానవ జాతికి పరమేశ్వరుని దయను అందించేందుకు జన్మించాడు. ఆయన జన్మ స్థలం బెత్లెహెమ్లో ఉంది. క్రిస్మస్ పండుగ ప్రారంభంలో కేవలం క్రైస్తవ చర్చిలలో మాత్రమే జరుపుకునే ఒక మతపరమైన సందర్భంగా పరిగణించబడింది. తరువాత కాలంలో, ఈ పండుగ ఆధునిక పద్ధతుల్లో సాంస్కృతిక దృక్పథంతో సెలబ్రేట్ చేయబడింది, ఇక్కడ బహుమతులు ఇవ్వడం, క్రిస్మస్ ట్రీని అలంకరించడం, క్రిస్మస్ కారోల్స్ పాడడం వంటి ఆచారాలు ప్రాముఖ్యమైనవి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రవలి ప్రియ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను డిసెంబర్ 25న జరుపుకోవడం అనేది 4వ శతాబ్దం నుండి ప్రారంభమైంది. ఈ తేదీని, రోమన్లు 'సోల్ ఇన్‌విక్టస్' పండుగను జరుపుకునే రోజుగా పరిగణించేవారు. క్రైస్తవ చర్చిలు ఈ తేదీని యేసు జన్మదినంగా పరిగణించి, తమ ఆనందాన్ని జాతీయ పండుగగా మార్చారు. క్రిస్మస్ పండుగలో అనేక సాంప్రదాయాలు ఉన్నాయి. ముఖ్యంగా, క్రిస్మస్ ట్రీని అలంకరించడం, సంతోషాన్ని పంచుకోవడం, బహుమతులు ఇవ్వడం, స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సమయాన్ని గడపడం, లైట్, క్రీడలు జరపడం ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రవళి ప్రియతో పాటుగా పాఠశాల ప్రిన్సిపల్ ఏ రజిని , అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, పిఈటి నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి ఆదేశాలతో ఏజీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని మాట్లాడుతూ ముందుగా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం డిసెంబరు 23 న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారతదేశ 5 వ ప్రధానమంత్రి భారతదేశపు రైతుల విజేత గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటారని పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని తెలిపారు. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ రైతులకు అనుకూలంగా అనేక విధానాలను ప్రవేశపెట్టి దేశంలోనే రైతు సమాజం ఉన్నతికి కృషి చేశారని,అతను భారతీయ వ్యవసాయ రంగాన్ని ఉన్నతీకరించాని, రైతుల ప్రయోజనాలకు గొప్పగా తోడ్పడ్డారని అతని సేవలను కొనియాడారు. నారాయణ పాఠశాల ఏవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో రైతులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశ శ్రేయస్సుకు రైతులు పునాది అన్నారు. రైతులను ప్రతి ఒక్కరూ గౌరవంగా చూడాలన్నారు. రైతుల శ్రమ దేశాన్ని పోషిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెడు తుందన్నారు.ఇది ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టు కోవాలన్నారు. అన్నం పెట్టే రైతన్న లేకపోతే ఆకలి తీరదన్నారు. అన్నదాత ఆరుగాలం కష్టపడి తేనే మన కడుపు నిండుతుందని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టడం ఈ ప్రాంత యువత చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. రజిని తో పాటుగా, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, పిఈటి నాగరాజు తో పాటుగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్య కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ఫీజు రెగ్యులేషన్

## గురించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నందు సమావేశం.....



**కరీంనగర్ టౌన్, డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఫీజు రెగ్యులేషన్ గురించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నందు సమావేశం నిర్వహించారు. విద్యా కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన అంశాలు 50వేల లోపు ఫీజులు ఉన్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు డిఆర్సి(డిస్ట్రిక్ట్ రెగ్యులేటరీ కమిటీ) ఆధీనంలోకి రాకూడదు అని తెలియజేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలను కేటగిరి వైజ్ గా డివైడ్ చేయాలని కోరడం జరిగింది. టీసి లేదా ఎన్ఓసి లేకుండా అడ్మిషన్ తీసుకోకూడదని అలాగే యుడైస్ ప్లస్ లో విద్యార్థిని తొలగించే అధికారం మండలా లేదా జిల్లా అధికారులకు కాకుండా స్టేట్ అధికారికి మాత్రమే ఉండే విధంగా చూడాలని, నోటీస్ బోర్డ్ లో పొందుపరిచిన ఫీజులు కలెక్షన్ చేసుకునే విధంగా రైట్ టు ఫీస్ కలెక్షన్ల తీసుకరావలసిందిగా కోరడం జరిగింది. అలాగే ప్రతి సంవత్సరం 15% ఫీజు పెంచుకునే అవకాశం కలిగించాలి. ఈ సమావేశానికి ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి, యాదగిరి కన్వీనర్ రమణారావు, స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భగవతి పాఠశాలలో చిన్నారుల శీతాకాలం సందడి....





**కరీంనగర్ టౌన్, డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** భగవతి పాఠశాలలో ప్రీ ప్రైమరీ కిడ్స్ యొక్క శీతాకాలపు సందడి చూపరులను ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు. చిన్నారులు తమ తరగతి గదిని పూర్తిగా మంచు కురిసే విధంగా, క్రిస్మస్ అలంకరణతో, శాంటాక్లాజ్ వేషధారణతో చిన్నారులు సందడి చేశారు. వారి కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. రమణ రావు సందర్శించి చిన్నారులను ప్రశ్నలు అడగగా వారి ముద్దు, ముద్దు చిన్నారి పలుకులతో సమాధానంగా చలికాలం యొక్క విశిష్టతను, తీసుకునే జాగ్రత్తలను ,వారు ధరించిన వెచ్చని దుస్తులను గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యాయులను, చిన్నారులను అభినందించారు. దీని వల్ల చిన్నారులకు అన్ని కాలాల యొక్క విశిష్టతను తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలియచేశారు.

# జేఎన్టీయుహెచ్ జేఏసీ కొత్త లోగో ఆవిష్కరణ

## - లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మంద రంజిత్ కుమార్

**కూకట్ పల్లి డిసెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ లోని జేఎన్టీయూ లో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మంద రంజిత్ కుమార్ కొత్తగా రూపొందించిన లోగోను మంగళవారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఈ లోగో విద్యా విలువలను ప్రతిబింబించేలా, ప్రతి అంశానికి ప్రత్యేకమైన అర్థంతో రూపకల్పన చేయబడిందని వివరించారు. అలాగే ఈ జేఏసీ లోగో కమిటీ లక్ష్యాలను, అభివృద్ధి దిశలో దృక్పథాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుందని, ప్రతి రంగు రూపకల్పన విద్యా పురోగతికి సూచించేదిగా రూపొందించబడిందని తెలిపారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొత్తూరు పవన్ కుమార్ తో పాటు రాష్ట్ర జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



**ధర్మపురి డిసెంబర్ 24, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలం బూర్గుపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కీ. శే. కుంట సత్తేన్న జయ గార్ల కుమార్తె వివాహాని లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం యువతి వివాహం జరుగగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని ధర్మపురి లయన్స్ క్లబ్ మిత్రులకు ఇట్టి విషయం తెలిసిన వెంటనే ధర్మపురి లయన్స్ క్లబ్ మిత్రులు స్పందించి 11000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బిజెపిని ముంచనున్న జిఎస్టీ బాదుడు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేద్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

# సామాన్యుడి నుంచి అసామాన్య దర్శకుడిగా ఎదుగుదల



## చిత్రసీమలో బెనగ్‌లది ప్రత్యేక పేజీ

హైదరాబాద్ : శ్యామ్ బెనగ్ తెలుగు వాడన్న సంగతి చాలాయందికి తెలియదు. ఆయన ఓ బెంగాలీ దర్శకుడని అంతా నమ్ముతున్నారు. నిజానికి ఆయన పుట్టింది హైదరాబాద్‌లోనే . అయితే తన సినిమాల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం మనకు గర్వకారణం. ఎన్నో ఉదాత్త సినిమాలు నిర్మించిన శ్యామ్ తన చరిత్రను చిత్రసీమలో లిఖించుకున్నారు. ఆయన సినిమాల్లో హంగులు ఆర్భాటాలు, భారీ తారాగణాలు, భారీ సెట్లు కనిపించవు. బలమైన కథలు మాత్రమే కనిపిస్తాయి. ఆయన సినిమాల్లోని మహిళా పాత్రలు శక్తిమంతంగా ఉంటాయి. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత ఆయన నమ్మిన జీవిత సూత్రాలు. అందుకు తగ్గట్టుగానే ఆయన సినిమాలు రూపొందాయి. తెలంగాణ ఆత్మను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు ఆయన. రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల జోలికి పోకుండా సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలను చర్చిస్తూ శ్యామ్ తీసిన చిత్రాలు ఓ వర్గం ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన రూపొందించిన 'అంకుర్', 'నిషాంత్', 'సుస్మన్, 'మండి', 'వెల్ డన్ అబ్బా' చిత్రాల నేపథ్యం తెలంగాణ కావడం విశేషం. పేరున్న నటీనటుల జోలికి పోకుండా కొత్త తారలకు అవకాశాలు ఇస్తూ సినిమాలు రూపొందించారు శ్యామ్ బెనగల్. స్మితా పాటిల్, షబానా అజ్మీ, నసీరుద్దిన్ షా, ఓం పురి వంటి తారలు శ్యామ్ బెనగల్ చిత్రాలతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అవార్డులు పొందారు. సినిమా టికెట్లుమూస ధోరణికి భిన్నంగా అడుగులేసిన దర్శకుడు తాను నమ్మిన యథార్థ, వ్యథార్థ కథల్ని రాజీ పడకుండా తెరపైకి తీసుకొచ్చిన ఘటికుడు... శ్యామ్ బెనెగల్. తన కథల్లోని పాత్రలకి తగ్గ నటులు దొరకడానికి ఒకొక్కసారి నెలలు పడతాయి.. తాను అనుకున్నట్టుగా సినిమాని తెరపైకి తీసుకొచ్చే క్రమంలో ఏళ్లు గడిచిపోతుంటాయి... అయినా సరే వెనక్కి తగ్గకుండా తన ఊహల్లోని సినిమాని అచ్చంగా తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు... శ్యామ్ బెనెగల్. హైదరాబాద్ తిరుమలగిరిలోని తన ఇంటి దగ్గరి గారిసన్ థియేటర్... అక్కడ వారానికి మూడు చొప్పున చూసిన పలు భాషల సినిమాలు... ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫరైన తన తండ్రి కెమెరాతో చేసిన ప్రయోగాలే ఆయనకి దర్శకత్వంలో తొలి గురువు స్కూల్‌కి వెళ్లినా సినిమానే... కళాశాలలోనూ సినిమా ఊసులే... ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం.ఎ పూర్తి చేశాక ఆయన తన కలల కోసం ముంబయి పయనమయ్యారు... చదువుకునే వయసులోనే కెమెరాతో ప్రయోగాలు చేయడం మొదలుపెట్టిన ఆయన వారానికి మూడు సినిమాలు చూస్తూ దర్శకత్వం కలలు కన్నారు. ఆ అభిరుచితోనే కళాశాలలో స్నేహితులతో కలిసి ఫిలిం సొసైటీని స్థాపించారు. ఎంఏ పూర్తి చేశాక తన బంధువైన గురుదత్ స్ఫూర్తితో దర్శకుడు కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముంబయి వెళ్లారు. వాణిజ్య ప్రకటనలు రూపొందిస్తూనే... అంధకారంలో అలమటిస్తున్న అభాగ్య బాల కార్మికుల దైన్యస్థితి నేపథ్యంలో 'ఏ చైల్డ్ ఆఫ్ ది స్ట్రీట్' డాక్యుమెంటరీని రూపొందించారు. తన కెరీర్‌కి అదొక మలుపు. ఆ తర్వాత తన అసలైన గమ్యాన్ని అందుకోవాలని 'అంకుర్' స్క్రిప్ట్ తయారు చేసుకున్నారు. ఈ కథని సగటు సినిమాల్లా చెప్పాలనుకుంటే దర్శకుడిగా శ్యామ్ బెనెగల్ కల ఎప్పుడో నెరవేరేది. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించిన ఆయన పడికట్టు సూత్రాలకి భిన్నంగా అడుగులేశారు. తాను పుట్టి పెరిగిన వాతావరణం, నిజాం కాలం నాటి పల్లె పట్టు జనజీవితం నేపథ్యంగా, దక్కనీ ఉర్దూ సంభాషణలతో వాస్తవాన్ని ప్రతిబింబించేలా 'అంకుర్'ని రూపొందించారు. 1974లో 'అంకుర్' విడుదలైంది. కొత్తతరం సినిమాగా ప్రేక్షకులకు చేరువైంది. ఆర్థిక విజయంతోపాటు, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాల్ని కైవసం చేసుకొంది. తన ఊహల్లోని పాత్రలకు అచ్చంగా సరిపడే నటీనటుల్ని ఎంపిక చేయడంలో రాజీపడని దర్శకుడు శ్యామ్ బెనెగల్. నసీరుద్దీన్ షా, సాధు మెహర్, ఓంపురి, అమ్రిష్ పురి, అనంత్‌నాగ్, గిరీశ్ కర్నాడ్, షబానా అజ్మీ, స్మితాపాటిల్, ప్రియా తెందూల్కర్, వాణిశ్రీ (అనుగ్రహం), పల్లవిజోషి, సులభాదేశ్ పాండే తదితర నటులు శ్యామ్ బెనెగల్ ఊహల్లోని పాత్రల్లో ఒదిగిపోయారు. ఆయన తొలినాటి చిత్రాల్లో ఒక కొత్తదనాన్నీ, వైవిధ్యాన్ని, విభిన్నమైన కథాగమనాన్నీ చూపించడంలో నటీనటుల ఎంపిక ఎంతో దోహదం చేసింది. 'అంకుర్'లో కీలకమైన లక్ష్మి పాత్ర కోసం శ్యామ్ ఎందరినో పరిశీలించారు. ఎవరూ నచ్చలేదు. కారణం పాత్రలో ఒదిగే రూపురేఖలతో పాటు సంభాషణలు దక్కనీ ఉర్దూను మాట్లాడగలిగే నటి లభించకపోవడమే! ఆ సమయంలో ప్రముఖ కవి కైఫీ అజ్మీ కుమార్తె షబానా అజ్మీ పేరును ఎవరో సూచించారు. అలా ఆమెని ఎంపిక చేసుకుని పలు చిత్రాల్లో అవకాశాలు ఇచ్చారు. 'నిశాంత్'లోని రుక్మిణి పాత్రకోసం దూరదర్శన్లో మరాఠీ వార్తలు చదివే స్మితా పాటిల్‌ని ఎంపిక చేసి ఆమెని ఒప్పించారు. స్మితాపాటిల్ సినిమా జీవితానికి బాటలు వేశారు. హోమీబాబా ఫెలోషిప్ ద్వారా బ్రిటన్, జపాన్, అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించి చిత్ర నిర్మాణంలో సాంకేతిక నైపుణ్యాన్ని, మెళకువల్ని ఆకళింపు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ సినీ రంగ పోకడల్ని అర్థం చేసుకోవడమే కాక.. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించారు. చదువుకునే రోజుల్లో సత్యజిత్ రే సినిమాలు నింపిన ప్రగతి శీల భావనలు.. తెలంగాణ పోరాట కాలంలో విద్యార్థి ఉద్యమాలతో అలవడిన అభ్యుదయ భావాలు ఆయనపై బలంగా ప్రభావం చూపించాయి. ఆయన తీసిన ప్రతి సినిమాదీ ఓ ప్రత్యేకతే.శ్యామ్ పూర్తి పేరు బెనగళ్ల శ్యామసుందర్‌రావు. ఆయన తండ్రి శ్రీధర్ బెనగల్ కర్నాటకకు చెందిన వారు. కొంకణి మాట్లాడే చిత్రాపూర్ సారస్వత బ్రాహణ కుటుంబం వారిది. సికిందరాబాద్ తిరుమలగిరిలో ఒక స్టూడియో కూడా ఉంది. ఓల్డ్ ఆల్వాల్‌లో ఉన్న ఇంట్లో కొన్ని రోజులు గడిపారు శ్యామ్. ప్రస్తుతం ఆ ఇల్లు శిధిలావస్థలో ఉంది. శ్యామ్ సోదరుడి కుమారుడు శ్రీధర్ ఇప్పుడు ఆల్వాల్‌లోనే ఉంటున్నారు. శ్యామ్ బెనెగల్ అల్వాల్ నుంచి రోజూ సైకిల్ మీద బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాలకు వెళ్లేవారు. అలా సైకిల్ తొక్కడం లో అనుభవాన్ని సంపాదించిన ఆయన సైకిల్ పోటీల్లోనూ ఛాంపియన్‌గా నిలిచారు.

# ఆ ఒక్క సంఘటనతోనే వెళ్లిపోతారా?



## టాలీవుడ్ తరలిపోతుందంటూ.. బ్లాక్‌మెయిల్ ప్రచారాలు

హైదరాబాద్ : పుష్ప-2 విడుదల, సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు టాలీవుడ్‌ను వణికిస్తోంది. దీంతోకొందరు టాలీవుడ్ ఆంధ్రప్రేదశ్ కు తరలి వెళ్లిపోతుందని గత వారం రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇదంతా ఓ పథకం ప్రకారం బ్లాక్‌మెయిల్చేసే ప్రచారంగా చూడాలి.తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో పాతుకుపోయిది . మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. ఇండస్ట్రీ అంటే ఒక్క షూటింగ్ కాదు. ఆ షూటింగ్ కథకు అవసరంగా ఎక్కడైనా జరుగుతుంది. ఏపీలో జరుగుతుంది.. అమెరికాలో కూడా జరుగుతుందని చెబుతున్నారు. ఇంకెక్కడైనా ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందవచ్చు కానీ ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడుతుందని ఎవరూ అనుకోలేరు. ఏపీలో సినీ ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే ఎన్నో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాల్సి ఉంది. అది ప్రభుత్వం చేతుల్లో లేదు. అవకాశాల్ని బట్టి డెవలప్ కావాలి. అంటే.. ఇండస్ట్రీ హైదరాబాద్ నుంచి కదిలే అవకాశం లేదు.కానీ ఏపీలో అభివృద్ధి చెందవచ్చు. ఆ అభివృద్ధి హైదరాబాద్ లో సినీ ఇండస్ట్రీపై ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నారు. ఒకప్పుడు అరవై రోజుల్లో సినిమా తీసేసేవారు. ఎక్కువగా స్టూడియోల్లో షూటింగులు జరిగిపోయేవి . రాను రాను సినిమాల తీరు మారిపోయింది. ఇప్పుడు స్టూడియోల్లోనూ దాదాపుగా అన్ని సినిమాలుక ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఔట్ డోర్ షూటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ప్రి ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం హైదరాబాద్ నుంచే సాగుతుంది. ఇండస్ట్రీ ఓ విలక్షణమైనది . సినిమా రంగానికి చెందిన వారు ఒకరిద్దరికి సమస్యలు వచ్చినప్పుడు ఇలా వ్యాఖ్యానించడం కామనేనని కానీ..ఒక్కరు కూడా కదలరని అంటున్నారు. దీనికి సాక్ష్యం ప్రముఖ నిర్మాత నాగవంశీ వ్యాఖ్యలే. తాను ఏపీకి వెళ్లి ఏం చేస్తానని నిర్మోహమాటంగా ఆయన ప్రకటించేశారు. సినీ పరిశ్రమను ఏపీలో విస్తరించడానికి తన వంతు సహకారం అందిస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాజాగా జరుగుతున్న పరిణామాలతో సినిమా ఇండస్ట్రీకి ఏపీ స్వాగతం పలుకుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతకు ముందు నుంచే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇండస్ట్రీ ఏపీకి వెళ్లిపోవాలని సలహాలివ్వడం ప్రారంభించారు. ఈ పరిణామాలతో ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అన్న ప్రచారం ఊపందుకుంది. ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అనే ప్రచారంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కూడా తీవ్రంగానే స్పందించారు. తమకు సినీ పరిశ్రమపై ఎందుకు కోపం ఉంటుందని ప్రశ్నించారు. అర్జున్ విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని .. సినిమా రంగానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెబుతున్నారు. ఏపీకి సినీ పరిశ్రమ అని ప్రచారం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆలా మాట్లాడుతున్న వారిపై ఘాటు విమర్శలు చేశారు. మరో వైపు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. ఇండస్ట్రీ ఎక్కడికి పోదని స్పష్టం చేశారు.

## ఇంజిన్ రూమ్‌లో పేలుడు ఘటన

### మధ్యధరా సముద్రంలో రష్యా నౌక మునక


మాస్కో : రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్స్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివాస్తోక్ పోర్టులో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణ లో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.

## కూల్చివేతలు, అరెస్టులు తప్ప ఏంమున్నాయ్ : కేటీఆర్

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మండిపడ్డారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతున్నది అంటూ ప్రశ్నించారు. కూల్చివేతలు, ఎగవేతలు, కరెంటు కోతలు, చిన్నారుల చావులు, కోడెల అమ్మకాలు, అల్లర్లు, అబద్ధాలు, పగలు, ప్రతీకారాలు, దాడులు, దౌర్జన్యాలు, ధర్నాలు, దీక్షలు, ఢిల్లీ టూర్లు, అప్పులు, తప్పులు, డైవర్షన్లు, స్టంట్లు, బూతులు, లూటీలు, కేసులు, అరెస్టులు.. ఇవేనా? ఇంకేమైనా ఉంటే చెప్పండి అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# క్రీస్తు పుట్టుక నిరీక్షణ ఫలం


ఏసు అంటే రక్షకుడు.ఆయన జననం రక్షణోదయం.ఆ మహనీయుడి పుట్టుక ఒక సంచలనం.ప్రభువు రాకతో విశ్వాసుల ఎదురుచూపులు ఫలించాయి. క్రీస్తు ఉదయించిన క్రిస్మస్ సందర్భంగా ప్రభువును ప్రస్తుతించుకుందాం. దేవుడు ఐదు రోజులపాటు ఈ అందమైన విశ్వాన్ని సృష్టించాడని బైబిలు చెబుతున్నది. ఆరో రోజు ఈ విశ్వం అనుభవానికి మహా మేధా సంపన్నుడిగా మానవుడిని సృష్టించాడు. వారిని, వాటన్నిటినీ చూసి ఆనందించమన్నాడు. ఆ తోట మధ్య ఉన్న చెట్టు ఫలాలు మాత్రం తాకొద్దనీ, తినొద్దని హవ్వా, ఆదాములను హెచ్చరించాడు దేవుడు. 'మంచి చెడ్డల వృక్షమొకటి ఉంచినాను ఈ తోట లోపల. ముట్టవలదు ఈ ఫలము మీరలు గట్టి యాజ్ఞ ఇదే!' (రక్షణోదయం) అని ఆజ్ఞాపిం చాడు. సాతాను సర్పం. హవ్వా, ఆదాముల మధ్యలో ప్రవేశించింది. దేవుడు తినొద్దన్న ఫలాన్ని హవ్వ చేతికి అందించింది. దేవుడి ఆదేశాన్ని మీరారు. మోయలేని మాయ ఇద్దరినీ ఆవహించింది. ఆజ్ఞ మీరిన హవ్వా, ఆదాములు దేవుడి ముఖం చూడలేక దుఃఖ క్రాంతులై పోయారు. తమను రక్షించమని వేడుకున్నారు. పూర్వభాగ్యం కలుగజేయమని కోరుకున్నారు. సాతాను ప్రభావానికి లోనైన హవ్వా, ఆదాములను దేవుడు మన్నించాడు. సర్పానికి (సాతానుకు) ఘాటైన హెచ్చరికలు చేశాడు. 'నీకునూ (సర్ప సాతానుకు), స్త్రీ (మరియ) సంతానమునకు వైరము కలుగజే౦సెదను' (ఆది: 3:15) అన్నాడు. ఈ మానవ సంతానానికి దేవుడి రక్షణ కావాలని సూచిం చారు ప్రవక్తలు. 'ప్రభువు తానే ఒక సూచన మీకు చూపును. కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును (యెషయా 7:14 )' అని ప్రవచించాడు యెషయా ప్రవక్త. ప్రవక్త మీకా బెత్లెహేం గురించి, దాని భాగ్యం గురించి చెప్పినప్పుడే క్రీస్తు రాక గురించి సూచన జరిగింది. ఆయన వచ్చి మానవాళికి మహా మార్గంగా నిలుస్తాడన్న సూచన జరిగింది. ఇలా సాక్షాత్తూ యెహోవా దేవుడు సూచన చేశాక, ఇర్మియా లాంటి ప్రవక్తలు, మోషే లాంటి విమోచకులు, క్రీస్తుకు ముందు రాజైన దావీదు మహారాజు, భక్తులూ ఎంతో కాలం క్రీస్తు రాకకోసం ఎదురుచూశారు.



ఆధ్యాత్మికం

# మానకొండూరు పోలీసుస్టేషన్ తనిఖీ

## చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, యాదవ్ వసుందర ఫొరెబి...





**కరీంనగర్ టౌన్, డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని మానకొండూరు పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - శాంతి సహనానికి ప్రతీక క్రిస్మస్ పండుగ - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి




**సుల్తానాబాద్ డిసెంబర్ 24( ది క్రైమ్ న్యూస్):** శాంతి సహనానికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాలకు చెందిన పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకే పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. క్రిస్టియన్ సోదరుల ఆరాధ్య దైవమైన యేసు జననం ఆయన మరణం జీవిత చరిత్ర ఆదర్శంగా ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించుకుంటారని తెలిపారు .అందులో భాగంగానే ముందస్తు క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించగా యేసు జీవనాధారంగా నిర్వహించిన నాటిక ప్రదర్శన తో పాటు, మేరీ, శాంతా క్లాస్ వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు

## - పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవరావు
## - నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, 74 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాబోయే విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు చేపట్టామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వేసవి కాలం డిమాండ్ దృష్టిలో పెట్టుకొని రాబోయే వేసవి కాలంలో పెరగబోయే విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, గతంలో గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ (డి.టి.ఆర్) పై లోడ్ భారం ఎంత ఉందో టెస్టర్ రీడింగ్ తీసుకొని దానికి అనుగుణంగా నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్ లు అమర్చడం జరుగుతుందని, లోడ్ ప్రకారం 74 ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుతున్నామని అన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించేందుకు 33కేవి ఇంటర్ లింకింగ్ లైన్ వ్యవస్థ పటిష్ట పరుస్తూ ప్రతి ఒక్క 33/11 కేవి సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని, ఓవర్ లోడ్ ఉన్న 33కేవి, 11 కేవి ఫీడర్లను గుర్తించి లోడ్ రిలీఫ్ చేసేందుకు లోడ్ బదలాయింపు చేస్తున్నామని తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు పట్టణంలో నిరంతర సరఫరా అందించేందుకు రింగ్ మెయిన్స్ వ్యవస్థను పరిష్క పరుస్తూ, 11కేవి ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగ దారులకు అంతరాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. 1273 డి.టి.ఆర్ నిర్వహణ చేపట్టామని తెలిపారు. గత వేసవిలో ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లోని ప్రతి ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నారని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్.జి-త్రీ ఏరియా కు స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 బహుమతి

## - రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో అన్ని ఏరియాల వ్యాప్తంగా సెప్టెంబర్ 16 నుండి 30 వరకు, అక్టోబర్ 2 నుండి 31 వరకు నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా రామగుండం-త్రీ ఏరియా ఉత్తమ 5వ ఉత్తమ ఏరియాగా ఎంపికయ్యింది. దీనికి సంబంధించి సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల్లో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ చేతుల మీదుగా రామగుండం-త్రీ ఏరియా తరుపున ఏరియా పర్యావరణ విభాగం డిజియం పి.రాజారెడ్డి, ఓసిపి-వన్ పర్యావరణ అధికారి కిషన్ బహుమతి అందుకున్నారు. వారు మంగళవారం జి.యం. కార్యాలయంలో రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేశారు.ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా వివిధ గనులు, విభాగాలలో శుభ్రపరచాల్సిన స్థలాలను గుర్తించి, త్వరితగతిన వాటిని శుభ్రపరచడం, చెత్తను గుర్తించి తొలగించడం, సరియైన పద్ధతులలో కార్యాలయ రికార్డులను భద్రపరచడం, తదితర అంశాలపై నిర్వహించిన పోటీలలో భాగంగా రామగుండం-త్రీ ఏరియా 5వ ఉత్తమ ఏరియాగా ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# భారత్ బ్రాండ్ స్కీమ్ ప్రొడక్ట్ వాహనాలను ప్రారంభించిన

## - కేంద్ర మంత్రి బండి సంజయ్...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం, నాఫెడ్ ఆధ్వర్యంలో భారత్ బ్రాండ్ స్కీమ్ పేరిట ప్రవేశపెట్టిన నిత్యవసర వస్తువుల వాహనాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నాఫెడ్ స్టేట్ డిప్యూటీ మేనేజర్ పట్నాయక్ , నైవేధ్యం ఫుడ్స్ నిర్వాహకులు బోనగిరి సంతోష్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. భారత్ ప్రోడక్ట్ స్కీమ్ లో 30 రూపాయలకే కిలో భారత్ అటా పేరుతో గోధుమపిండి, 70 రూపాయలకే కిలో భారత్ దాల్ పేరుతో శనగ పప్పు, 34 రూపాయలకి కిలో భారత్ రైస్ పేరుతో బియ్యం సబ్సిడీ ధరలలో ప్రజలకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే వ్యాన్లలో చేరవేయనున్నారు. ఈ స్కీమ్‌ని తెలంగాణలో శ్రీ నైవేద్యం ఫుడ్స్ వారు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారు. ఈ భారత్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయటానికి ప్రజలు వారి పేరు, ఫోన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది.

# కురుమ కమ్యూనిటీ హాల్ నిధుల కోసం వినతి పత్రం అందజేత...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** జ్యోతి నగర్ కురుమ కమ్యూనిటీ హాల్ నిధుల కోసం రవాణా శాఖ మంత్రి పున్నం ప్రభాకర్‌ని హుస్నాబాద్‌లో కలిసి నిధులు కోరడం జరిగింది. మంత్రి కురుమ కమ్యూనిటీ హాల్ కోసం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కర్రే రాజ మల్లయ్య, పబ్బల వీరయ్య, దయ్యాల బాలు, కర్రే రాజు, దయ్యాల వీరయ్య, కర్రే శ్రీనివాస్, కర్రే భూమయ్య, ఏగుర్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా సమ్మాన్ మార్చ్






**కరీంనగర్ టౌన్,డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** నిండు పార్లమెంటు సాక్షిగా భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ నిర్వహించడం జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్ , కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్ , హుజురాబాద్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అమిత్ షా తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, వెంటనే కేంద్ర హెూమ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

# స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి డిసెంబర్ 24, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ మంగళవారం స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం అందించారు. తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు రమణయ్య అర్చకులు వంశీ క్రృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా అప్పగించారు

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - మేడారంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

## - 150 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ధర్మారం.డిసెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలం మేడారం గ్రామంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా 45 లక్షల వ్యయంతో గొల్లవాడ నుండి గోపాలరావు పెట్ గ్రామం వరకు మంజూరు అయినా ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో 150 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. 45 లక్షల వ్యయంతో మంజూరు అయినా ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు, జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిఎస్ఆర్ నిధుల ద్వారా ఇట్టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని, జడ్పీ కి కూడా కనెక్టింగ్ కావాలని ప్రజలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, దానికి సంబంధించి కూడా నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, అదే విధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి మేడారం గ్రామానికి సోలార్ ప్రజక్ట్ ను కూడా మంజూరు చేస్తామని ప్రకటించడం జరిగిందని, దానికి కూడా ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకుంటుందని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో కూడా గ్రామ సభ నిర్వహించి అర్హులైన పేదవారికి ఇళ్లను పంపిణీ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం పదకొండున్నర శాతం వడ్డీతో అప్పులను తీసుకొచ్చి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మాకు అప్పగించినప్పటికి వాటిని తీరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,ధర్మపురి వద్ద గోదావరిలో మురుగు నీరు కలవకుండా ఎస్టిపి నిర్మాణానికి నిధులు మంజూరు





చేయాలని, అదే విధంగా వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరడం జరిగిందనీ ఇట్టి విషయాలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ ) సభ్యత్వ నమోదు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 24( ది క్రైమ్ న్యూస్ ):** పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్, ప్రెస్ క్లబ్ భవన్ లలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జే యూ ) ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు చేపట్టారు. మండలంలోని పలు పత్రికలకు చెందిన 25 మంది పాత్రికేయులు యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా టీ యూ డబ్ల్యూ జే అధ్యక్షులు డేగ సత్యం మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్ట్ ల సేవలను అందరూ గుర్తించేలా పాటు పడతామన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ భవన్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని జర్నలిస్టులందరూ ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.



అంతకు ముందు ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులను స్థానిక ప్రెస్ క్లబ్ పాత్రికేయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, కోశాధికారి వంశీ కృష్ణ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి పారువెల్లి సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు పేరం రమేష్, స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్,ద పాత్రికేయులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

## - మంథని ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేత.. - జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:-** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీల అభ్యున్నతికి కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి అవలంబించడం శోచనీయమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 నీ సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని ఇంకా ఇతర సమస్యల పరిష్కారం కొరకు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు టోకెన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చాయన్నారు. మంథని మండలం



గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంథని లింగయ్య, ఇరువురాల ప్రసాద్, బొద్దుల కొమురయ్య పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంగా ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి మృతి...

**కరీంనగర్ టౌన్, డిసెంబర్24(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ లోని రామడుగు పోలీసుస్టేషన్ నందు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందారు. 1995 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా భర్తీ అయ్యారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రామడుగు ఎస్సై శేఖర్, కమీషనరేట్ వెల్ఫేర్ తరుపున ఆర్ ఎస్సై శ్రీకాంత్ అంత్యక్రియల్లో పాల్గొని మృతదేహానికి నివాళులార్పించారు.





# ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలచైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. క్రిస్మస్ అనేది ఏసుక్రీస్తు జననాన్ని స్మరించుకునే పండగని, ప్రపంచ వ్యాప్తంగా బిలియన్ మంది ప్రజలు ఈ పండగను మతపరంగా జరుపుకుంటారని ,మిగతా వారు సాంస్కృతికంగా ఈ పండుగను జరుపుకుంటారని, జీసస్ అంటే శాంతి, సహనానికి ప్రతీకని, ప్రతి ఒక్కరూశాంతి, సహనం అలవర్చుకుంటే వ్యక్తిగత అభివృద్ధితోపాటు సామాజికంగా కూడా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు, క్రిస్మస్ ట్రీ, విద్యార్థుల ఏసు క్రీస్తు, శాంతా క్లాస్ వేషధారణ అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాకారుల సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అసెంబ్లీ సమావేశాల్లో సాంస్కృతిక సారథిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల పెద్దపల్లి బస్టాండ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద కళాకారులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే విజయ రమణారావు, సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాకారులు దుబాసి శ్రీనివాస్, గాజుల రమేష్, పూసాల రమణ చారి, అంబాల సతీష్, రజాక్, వడ్లకొండ రవి వర్మ, పెనుగొండ ఎల్లయ్య, బందెల సంపత్, సింగరవేన సదయ్య, కొలిపాక దేవ, పుష్పలత, మేకల శ్రావణి, కలవేని రాణి, షహీన , కొండ్ర సునీత, రేవెల్లి గీత, కోట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న జీవి రామకృష్ణారావు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ ఆవరణలో మండలకేంద్రానికి చెందిన అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో దీక్షాపరులు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మహ పడిపూజలో పాల్గొని 18 సార్లు అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకున్న గురుస్వామి జలిగామ శంకర్ ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.


# క్రిస్మస్ వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి, డిసెంబర్ -24(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా క్రిస్మస్ వేడుకలను జరుపుతున్న సందర్భంగా జిల్లాలోని కాటారం రెవెన్యూ సబ్ డివిజనల్ కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీపరిశ్రమల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు అనుగ్రహం అందరి పైన ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# మృతుని కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత....

**జమ్మికుంట డిసెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖ యందు ఖాతా కలిగి ఉండి ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారు అయిన గాడి అనీల్ యొక్క కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కును అందజేశారు. గాడి అనీల్ ఒక ప్రమాదంలో మరణించారు. మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా అతని తండ్రి అయిన గాడి రవీంధర్ కు 1లక్ష రూపాయల చెక్కును హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మరియు బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఖాతాదారులకు ఖాతాదారులకు కనీస డిపాజిట్ నే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేంధర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఎటిఎం, ఏ ఈ పి ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా 5,000/- తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.



# మానకొండూర్ రక్షక భట నిలయాన్ని తనిఖీ చేసిన సిపి అభిషేక్ మొహంతి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని రక్షక భట నిలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, శిక్షణ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫారేబి తో కలిసి మంగళవారం తనిఖీ చేసారు. సిబ్బందికి కేటాయించిన విధులు అడిగి తెలుసుకుని పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు, రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచి, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టి వాళ్ళ కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రతి నెల నూతన సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేసి సైబర్ నేరాల విషయంలో విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు నిజాయితీ , క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు అన్ని రకాల విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మానకొండూరు రక్షక భట నిలయం అధికారి లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణవేణిలో ముందస్తు క్రిస్మస్ సంబురాలు

**- విద్యా సంస్థల్లో ఘనంగా వేడుకలు - ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు**

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు - కృష్ణవేణిలో ముందస్తు క్రిస్మస్ వైట్ కలర్ డే వేడుకలు**

రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:- రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్, వైట్ కలర్ డే వేడుకలు సంబురాలు అట్టహాసంగా జరుపుకొన్నారు. క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది.అలాగే ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులు తెలుపు రంగు దుస్తులలో అలరించారు. వారు చేసిన నృత్యాలు, శాంటా క్లాజ్ వేషధారణ కార్యక్రమం నకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్ర్యమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## రైలులో ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారా.?

# అయితే ఇది తెలుసుకోండి..!




నిత్యం వందల కిలోమీటర్లు ప్రయాణించే రైళ్లలో కేవలం రెండు నుంచి మూడు జనరల్ బోగీలు మాత్రమే ఉంటాయి.. అందులోనూ ఒకటి స్త్రీలకు కేటాయిస్తారు. వాటిలోను సుమారు రెండు రాష్ట్రాల నుంచి మూడు రాష్ట్రాల కు చెందిన ప్రయాణికులు వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది.. అందులో సీటు దొరికితే డోంట్ వరీ లేదంటే టాయిలెట్స్ దగ్గరరో లేదంటే జనాలు కూర్చునే సీట్ల క్రిందలో పడుకొని ప్రయాణం చేస్తూ వుంటారు.. అది లేదంటే ప్రమాదకరంగా తలుపుల దగ్గర పుట్ బోర్డు ప్రయాణాలు చేస్తూ ఉంటారు. పుట్ బోర్డు ప్రయాణం ఎంత ప్రమాదమని హెచ్చరించిన చాలా మంది యువకులు ఆమాటలను పెడచెవిన పెడుతున్నారు.. సరదా పేరుతో పుట్ బోర్డు ప్రయాణాలు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రైళ్లలో చాలా మంది ప్రయాణికులు చాలా దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తూ ఉంటారు. జనరల్ బోగిలలో కాలు కూడా పెట్టలేనతగా కిక్కిరిసిపోతాయి. అలానే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడి వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ ఉంటారు. కొంచెం స్థలం దొరికితే రైలు తలుపుల దగ్గర కూర్చొని ప్రయాణం చేసిన సందర్భాలు ఉంటాయి.. అలా కూర్చొని సెల్ ఫోన్ చూడడం ,రైలు అప్పుడప్పుడు కుదుపులకు గురికావడంతో పుట్ బోర్డు దగ్గర ఉన్నవారు రైలు నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ఇలా చాలా మంది యువకులు పుట్ బోర్డు ప్రయాణం చేసి రైలు నుండి కిందపడి తీవ్ర గాయలై మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలి. పుడ్ బోర్డు దగ్గర ఎవరు కూర్చొని ప్రయాణాలు చేయకుండా రైల్వే పోలీసులు చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చు.. అయితే రైలు పుడ్ బోర్డు ప్రయాణం చేయవద్దు అని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కొందరు యువకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైల్వే అధికారులు చెప్తున్నారు. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి రైలులో జనరల్ బోగీల సంఖ్యను ఇప్పుడున్న రెండు నుంచి ఐదుకు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్స్‌ప్రెస్ , సూపర్ ఫాస్ట్ రైళ్లలో రెండు జనరల్ బోగీలు మాత్రమే ఉంటాయి. దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్య రైళ్లలో రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. వారికి సరిపడా జనరల్ బోగీలు లేక తొక్కిసలాటలు , పుట్ బోర్డు ప్రయాణం చేయడం సర్వ సాధారణంగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఇకపై ఆర్‌సీ, లైసెన్స్ వెంట పెట్టుకోనక్కర్లేదు..




ట్రాఫిక్ రూల్స్ మారాయ్. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బండి తీసుకుని రోడ్డెక్కితే.. జేబుకు తడిసిమోపెడు అయినట్టే. ఒక డ్రైవింగ్ లైసెన్స్ మాత్రమే కాదు..ఆర్‌సీ, పొల్యూషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ ఇలా వాహనానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ఉంటేనే కుదురుతుంది. లేదంటే మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలే. ఒకవేళ మీరెప్పుడైనా కంగారుగా ఇంట్లో లైసెన్స్, ఇతర పత్రాలను మర్చిపోయి.. మీ వాహనంతో సహా ట్రాఫిక్ పోలీసులకు తనిఖీల్లో దొరికారంటే..! కచ్చితంగా రూ. 5 వేల వరకు ఫైన్ చెల్లించాల్సిందే. అందుకే డ్రైవింగ్ లైసెన్స్ మోస్ట్ ఇంపార్టెంట్. అయితే మీకు ఇప్పుడొకటి చెప్పనా.? ఈ ఒక్క యాప్ ఉంటే.. లైసెన్స్, ఆర్‌సీ లాంటివి ఏవి కూడా మీ వెంట పెట్టుకోనక్కర్లేదు. ఎందుకంటే.! వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌ను ఒకే చోట పొందేలా పలు యాప్‌లను రూపొందించింది కేంద్ర ప్రభుత్వం. అవే మొబైల్ యాప్‌లు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ లాంటి డాక్యుమెంట్స్‌ను మీరు ఈయాప్‌లలో అప్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో మీకు అవసరమె నప్పుడల్లా.. ఎప్పుడైనా, ఎక్కడైనా లైసెన్స్, ఆర్‌సీని ఉపయోగించుకోవచ్చు. ఈ రెండు యాప్‌లు దేశవ్యాప్తంగా చెల్లుబాటులో ఉన్నాయ్. దీంతో డ్రైవింగ్ చేసేటప్పుడు మీ దగ్గర అవసరమైన డాక్యుమెంట్స్ హార్డ్ కాపీలు లేకున్నా పర్లేదు. 2018వ సంవత్సరం నుంచి కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ డిజిలాకర్, యాప్‌లలో అప్‌లోడ్ చేసిన పత్రాలను ఒరిజినల్‌విగా నిర్ధారించాలని చెప్పడం.. మీ దగ్గర ఈ యాప్ ఉన్నా ఇకపై నో ప్రాబ్లం.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. అదిరిపోయే సరికొత్త రీఛార్జ్ ప్లాన్స్..!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఒక ప్రభుత్వ భారతీయ టెలికాం కంపెనీ. టెలికాం కంపెనీ తన ప్రీపెయిడ్ కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను తీసుకొచ్చింది. టెలికాం కంపెనీ 4% సేవను ప్రారంభించేందుకు కష్టపడుతోంది. అయితే వినియోగదారులను అలరించడానికి, అలాగే వారి నెట్‌వర్క్‌ను విడిచిపెట్టకుండా నిరోధించడానికి కొత్త ఆఫర్‌లు, ప్లాన్‌లను తీసుకువస్తోంది. రెండు కొత్త ప్లాన్‌ల ధర రూ.58, రూ.59. రూ.58 ప్లాన్ డేటా వోచర్ అయితే రూ.59 ప్లాన్ రెగ్యులర్ సర్వీస్ వాలిడిటీతో ప్రీపెయిడ్ ప్లాన్. వాటి ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. రూ.58 ప్రీపెయిడ్ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ రూ.58 ప్రీపెయిడ్ ప్లాన్ డేటా వోచర్, దాని ప్రయోజనాలను పొందడానికి, వినియోగదారులు యాక్టివ్ ప్లాన్‌ను కలిగి ఉండాలి. రూ.58 ప్లాన్ 7 రోజుల వ్యాలిడిటీ, 2జీబీ రోజువారీ డేటాతో వస్తుంది. అయితే డేటా అయిపోయిన తర్వాత డేటా వేగం 40కి తగ్గుతుంది. రూ.59 ప్రీపెయిడ్ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ రూ.59 ప్రీపెయిడ్ ప్లాన్ 7 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 1జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్‌తో వస్తుంది. ఈ ప్లాన్‌తో ఎలాంటి ఎస్ఎంఎస్ ప్రయోజనం చేర్చలేదు. ఈ ప్లాన్‌ను ఉపయోగించేందుకు రోజువారీ ఖర్చు రూ.8.43. షార్ట్ టర్మ్ ప్లాన్‌ల కోసం చూస్తున్న కస్టమర్లకు ఇది ఉపయోగపడుతుంది. మీరు ఎక్కువ కాలం చెల్లుబాటుతో ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే మీరు బీఎస్ఎన్ఎల్ ఇతర ప్లాన్‌లను చూడవచ్చు. రూ.197 రీఛార్జ్ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ రూ.197 ప్లాన్ వాలిడిటీ 70 రోజులు. అంటే, మీరు రూ.197కి 2 నెలల 10 రోజుల చెల్లుబాటును పొందుతారు. దీని ప్రకారం 70 రోజులకు దీని నెలవారీ ఖర్చులు చూస్తే రూ.84 వస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.2 కంటే కొంచెం ఎక్కువ. 30 రోజుల ప్లాన్‌ను పరిశీలిస్తే, ఈ ప్లాన్ ఖరీదు రూ.84. మీరు తక్కువ బడ్జెట్ ప్లాన్‌ల కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉంటుంది.

# ఇంటింటికి సంక్షేమ ఫలాలు

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ - నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా**
**- నియోజకవర్గంలో పార్టీ డెవలప్‌కు కృషి - ఐదు గ్రామాల నుండి ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిక - ఘన స్వాగతం పలికిన అంబాల గ్రామవాసులు**

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి ప్రణవ్ హాజరు కాగా గ్రామస్తులు గల స్వాగతం పలికారు. అనంతరం సమక్షంలో మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల నుండి బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ, ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతుందన్నారు. ఏడాది కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, చేసేదే చెప్తామని, ఎన్నికల్లో ఇచ్చిన మిగతా సంక్షేమ పథకాలను కూడా అతి త్వరలోనే అందజేస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, నాయకులు చరణ్ పటేల్, తాటిపాముల రాములు, కెత్త రవి, విజేందర్, కంభంపాటి ప్రసాద్, బొల్లం రాజిరెడ్డి, వంశీ, యుగేందర్, పాల్గొన్నారు.






# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

**- ఖర్చు లేకుండా కంటి పరీక్షలు - లైన్స్ క్లబ్ సేవాదృక్పథం**
**- 90 మందికి ఉచిత కంటి చికిత్స సేవలు**
**- గ్రామీణ ప్రాంత ప్రజలు లైన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** పేదలకు ఖర్చు లేకుండా కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లతో సెంటనరీ కాలనీ లైన్స్ క్లబ్ సేవ దృక్పథాన్ని కొనసాగిస్తుంది. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ, రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పేదల కోసం ఉచితంగా రూపాయి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని లైన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బేగంపేట గ్రామంలో కంటి పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి లయన్ గుండ్రశ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు చేయగా బేగంపేట పరిసర ప్రాంతాల నుండి 90 మంది కంటి పరీక్షల కోసం రావడం జరిగింది. వారికి డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్య ల ఆధ్వర్యంలో పరీక్షలు చేయడం జరిగింది. అనంతరం అందులో 50 మందికి కంటి ఆపరేషన్ల కోసం కరీంనగర్ లోని రేకుర్తి కంటి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగిందని



అలాగే లయన్ క్లబ్ ఎప్పుడు పేదలకు సహాయం చేయడంలో ముందు ఉంటుందని తెలిపారు. క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్బ కేశవరెడ్డి, డైరెక్టర్ లు మాది జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, కళాధర్ రెడ్డి, మేకల మారుతి యాదవ్ మరియు బేగంపేట్ మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, సందెల కుమారస్వామి, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.




# ముత్యాల పోచమ్మ పునః ప్రతిష్టాపన మహెూత్సవాన్ని విజయవంతం చేయండి..!

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:-** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ముత్యాల పోచమ్మ పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు. కమాన్ పూర్ ముత్యాల పోచమ్మ నూతన ఆలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల రెండు రోజుల పాటు బుధవారం, గురువారాల్లో పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం పుణ్య వచన కార్యక్రమం, గురువారం ముత్యాల పోచమ్మ విగ్రహపునః ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. సంప్రదాయ పద్ధతిలో పాత ముత్యాల పోచమ్మ ఆలయం నుండి నూతన ఆలయంలోకి విగ్రహాలు నెలకొల్పే పునః ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ ముత్యాల పోచమ్మ పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి గ్రామంలోని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామ పెద్దలు గడప కృష్ణమూర్తి, భూంపెల్లి రాజయ్య, అనవేన లక్ష్మీరాజం, కుక్క చంద్రమౌళి, మాల్యాల తిరుపతి, దాసరి గట్టయ్య, మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, నగునూరి నర్సయ్య గౌడ్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, వడ్లకొండ తిరుపతి గౌడ్, బోనాల సత్యం, భూంపెల్లి మండయ్య, జంగపెల్లి శ్రీనివాస్, చాట్ల గట్టయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** నేషనల్ కార్మిక రత్న అవార్డు పొందిన ఐరేని ఉదయ్ ను మంగళవారం సింగరేణి సంస్థ ఆర్జీ-త్రీ పరిధిలోని ఓసిపి-వన్ లో ఘనంగా సన్మానించారు. ఓసిపి-వన్ లో కార్మిక రత్న నేషనల్ అవార్డు పొందిన ఐరేని ఉదయ్ కుమార్ ను ఘనంగా శాలువలతో సత్కరించి భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఐదు జాతీయ యూనియన్ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గడ్డం తిరుపతి, తిరుపతి రావు, మల్ల రెడ్డీ, ఆకునూరి బాలంకూస్, రాజయ్య, శంకర్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా మాదం ఐలయ్య...



**హుజురాబాద్ డిసెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాదం ఐలయ్యను, మండల యూత్ ఉపాధ్యక్షులు చింతల నరేష్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు పెరమండ సదానందం గౌడ్ ప్రధాన కార్యదర్శి జూపాక ఐలయ్య గౌడ్ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ లు నియామక పత్రం అందజేశారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆశయసాధన కోసం పాటుపడతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు పెరమండ్ల సదానందంగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి ఐలయ్యగౌడ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కొమురయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు మామునూరి ప్రవీణ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కొలిపాక క్రాంతికుమార్, మండల యూత్ ఉపాధ్యక్షులుచింతలనరేష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు పి.సహదేవ్, వెంకట్రావుపల్లె మాజీ సర్పంచ్ కే.విజేందర్ పాల్గొన్నారు.

# సింగరేణి 'ఓసీపీ'లో పేలుళ్లతో ఇబ్బందులు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** సింగరేణి ఓసీపీ-టు గని రాజాపూర్ గ్రామం పక్కన అతి సమీపంలో ఉండడంతో బొగ్గు బ్లాస్టింగ్ లు చేసినప్పుడు స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజపూర్ గ్రామానికి చెందిన పుల్లెల కొమురయ్య అన్నారు. సింగరేణి బ్లాస్టింగ్ వల్ల రాజాపూర్ విలేజి పక్కన భూమి అక్కడక్కడ క్రాకులు జరుగుతున్నాయని బొగ్గును వెలికితీసేందుకు చేపట్టే పేలుళ్లు సింగరేణి గనుల్లో సాధారణమే అయినా గత నాలుగు రోజుల నుంచి ఈ పేలుళ్ల తీవ్రత అధికంగా ఉంది. దీంతో భూమి కంపించినట్లు అనిపిస్తోందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పేలుళ్ల తీవ్రత కారణంగా ఇంటి పైకప్పు రేకులు, గోడలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. ప్రతీ రోజు సాయంత్రం మూడున్నర సమయంలో జరిగే బ్లాస్టింగ్‌లతో ఇళ్లలో ఉన్నవారు ఉలిక్కి పడుతున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించి తగిన చర్య తీసుకోవాలని స్థానికులు పుల్లెల కొమురయ్య కోరుతున్నారు.

# అమిత్ షా పై కేసు నమోదు చేయాలి



**భూపాలపల్లి, డిసెంబర్ - 24 ( ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు అమిత్ షా పార్లమెంట్లో అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అతని పై కేసు నమోదు చేయాలని కేంద్ర హెూం మంత్రి బిజెపి పార్టీ నుంచి భర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి కలెక్టర్ ద్వారా రిఫ్రెండ్ చేయడం జరిగిందని ఓ ప్రకటన లో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తోపాటు పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి పసునుటి రాజేందర్, మాచర్ల సంతోష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర్, కౌన్సిలర్ ముంజాల రవీందర్, హుస్సేన్, మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఆపద సమయంలో
# షీ టీం ను సద్వినియోగం చేసుకోండి




రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 24:- మహిళలు ఆపద సమయంలో షీ టీం ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న మహిళా కానిస్టేబుల్ స్నేహలతలు అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో రామగిరి, సెంటినరీ కాలనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# రోజుకు 50 ఇండ్లు సర్వే తగ్గకుండా చెయ్యాలి
## - డిఎల్పిఓ కొమ్మెర సతీష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** ప్రతి దినం 50 ఇందిరమ్మ గృహాలను సర్వే చేయాలని మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ ఆదేశించారు.డిఎల్పిఓ మంథని కొమ్మెర సతీష్ కుమార్ రామగిరి మండలం సుందిల్ల గ్రామాములో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. రోజుకి 50 ఇండ్లు సర్వే తగ్గకుండా చెయ్యాలి అని, అలాగే సర్వే జరుగుతున్నా క్రమంలోనే 100%ఇంటి పన్నులు వసూలు చెయ్యాలని ఆదేశించి నారు మరియు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వేను ఉదయం 7గంట కే ప్రారంబించాలని ఇట్టి సర్వేను అతి ముఖ్యమైనదిగా భావించి గడువు తేది లోగా పూర్తి చేయాలని సర్వే పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి సెలవులు ఉండవని ఆదేశించినారు. తదానంతరం గ్రామములో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి ఆదేశించి సిబ్బంది కి తగు సూచనలు జరిచేసినారు వారివెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి బి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విభజన నిలిపివేయాలి..!
## - బీఆర్ఎస్ నాయకుల డిమాండ్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:-** కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విభజన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు తహసిల్దార్ కు ఎంపీడీవోకు వినతి పత్రాలు సమర్పించారు. కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, ముల్కలపల్లి గ్రామ పంచాయతీల విభజనకు సంబందించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణను అధికారులు నిర్వహించదలేదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే ఎలా గ్రామ పంచాయతీలను విభజిస్తారు అని ప్రశ్నించారు. కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాలతో కలిపి కిష్టంపల్లె గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడం సరింది కాదని దీనిపై పునరాలోచన చేసి గ్రామ పంచాయతీ ఏర్పాటును నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. గతంలో కమాన్ పూర్ మండలాన్ని విభజించినప్పుడు చిన్న మండలంగా కమాన్ పూర్ ను మార్చారని గుంతెత్తి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విభజన పై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండల కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి రెండు నాల్కల ధోరణిని అవలభిస్తున్నారని ఆరోపించారు. చిన్న గ్రామ పంచాయతీల కన్నా పెద్ద గ్రామ పంచాయతీలకే నిధులు అధికంగా వస్తాయని, అభివృద్ధి కూడ వేగవంతంగా జరుగుతుందాన్నారు. ఇప్పటికైన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మేల్కొని గ్రామ పంచాయతీల విభజన ప్రక్రియను నిలిపివేసేలా కృషి చేయాలని సూచించారు. కమాన్ పూర్ మండలంలో గ్రామ పంచాయతీల విభజన ప్రక్రియ నిలిపివేయకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అల్లాహ్ కృపతోనే
# క్రీస్తు జననం!

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** జీసస్ క్రైస్ట్ గా పిలువబడే యేసు క్రీస్తు, ఆయన మాతృమూర్తి మర్యమ్ జీవిత విశేషాలు, వారి పుట్టకకు గల కారణాలు ఖుర్ఆన్ గ్రంథంలో చర్చించబడ్డాయి. అలాగే మర్యమ్ పవిత్రతను ఈ గ్రంథం కీర్తించింది. ఆమె కుమారుడైన ఈసా (యేసు క్రీస్తు) పుట్టుక ఎలా జరిగింది, క్రీస్తు నిజంగా సిలువ వేయబడ్డారా? ఆయన తనను తాను దేవుడిగా ప్రకటించుకున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఖుర్ఆన్ లో దొరుకుతాయి.ఈ ప్రపంచం ఉనికిలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి దాకా మానవాళి మార్గదర్శకత్వం కోసం లక్షా ఇరవై నాలుగు వేల దైవ ప్రవక్తలు వచ్చారు. ఆ ప్రవక్తలలో మర్యమ్ కుమారుడు ఈసా కూడా ఒకరని ఖుర్ఆన్ పేర్కొంటుంది. ఈ గ్రంథంలో 'మర్యమ్' పేరుతో ఉన్న ప్రత్యేక అధ్యాయంలో మర్యమ్ పడ్డ ప్రసవ వేదన, ఆమె గర్భిణీగా ఉన్నప్పుడు ఆమె ఎదుర్కొన్న పరిస్థితులు, తమ జాతివారినుంచి ఎలాంటి ప్రతిఘటనను ఎదుర్కొన్నారు? ఇలాంటి ఎన్నో ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. **జీసస్ ఒక ప్రవక్త మాత్రమే...అల్లాహ్ పుత్రుడు కాదు** మర్యమ్ పుత్రుడైన మసీహ్(యేసుక్రీస్తు) ఒక ప్రవక్త తప్ప మరేమీ కాడు. ఆయనకు పూర్వం కూడా ఎంతోమంది ప్రవక్తలు జనించి గతించారు. ఆయన తల్లి సద్గుణ సంపన్నురాలని దివ్య ఖుర్ఆన్(5:75) పేర్కొంది. జీసస్ సైతం "నేను అల్లాహ్ దాసుణ్ణి. ఆయన నాకు గ్రంథాన్ని ఇచ్చాడు, నన్ను ప్రవక్తగా నియమించాడు. నేను ఎక్కడున్నా సరే, ఆయన నన్ను శుభవంతునిగా చేశాడు. నేను జీవించి ఉన్నంత కాలం నమాజును, జకాతును పాటించు అని ఆజ్ఞాపించాడు" అని ప్రకటించారు. అల్లాహ్‌ను ఆరాధించడమే సరైన మార్గమని జీసస్ సూచించారు. ఆయన ఆజ్ఞ ప్రకారమే తాను రోగాలను బాగు చేయడం, మృతులను బతికించడం చేస్తానని చెప్పారు. దీన్ని బట్టి "మసీహ్ అల్లాహ్ కుమారుడు" అని క్రైస్తవులు చెప్పే మాటలు నిరాధారమైనవి చెప్పవచ్చు. ధర్మ విషయాలలో అతిగా ప్రవర్తించొద్దని.. అల్లాహ్ కు సత్యం తప్ప వేరే విషయాన్ని ఆపాదించకూడదని ఖుర్ ఆన్ తెలుపుతుంది. మసీహ్, మర్యమ్ కుమారుడైన ఈసా, అల్లాహ్ పంపిన ఒక ప్రవక్త మాత్రమేనని... అల్లాహ్ ఒక్కడే దేవుడని, ఆయన పరిశుద్ధుడని చెప్తుంది. మహమ్మద్ ప్రవక్త రాక గురించి యేసు క్రీస్తు ముందే చెప్పారు. **మర్యమ్ పుట్టుక:** "ప్రభూ! నా గర్భంలో ఉన్న శిశువును నేను నీకు సమర్పించుకుంటున్నాను. అది నీ సేవకు అంకితం. నా ఈ కానుకను స్వీకరించు. నీవు అన్నీ వినేవాడవు, అన్నీ తెలిసిన వాడవు" అని మర్యమ్ తండ్రి అల్లాహ్‌ను వేడుకున్నాడు. మర్యమ్ పుట్టిన తర్వాత జకరియ్యాను ఆమెకు సంరక్షకుడిగా నియమించాడు. మర్యమ్ కు సంతాన శుభవార్త మర్యమ్ యుక్త వయస్సుకు వచ్చాక ద్కెవదూతలు ఆమెతో ఇలా అన్నారు: "మర్యమ్! అల్లాహ్ తన ఒక 'ఆజ్ఞ'కు సంబంధించిన శుభవార్తను నీకు పంపిస్తున్నాడు. అతని పేరు ఈసా మసీహ్. అతను మర్యమ్ కుమారుడు. అతడు ఇహపర లోకాలలో గౌరవనీయుడౌతాడు. అల్లాహ్ సామీప్యం పొందిన దాసులలోని వాడిగా అతడు పరిగణింపబడతాడు. ఉయ్యాలలో ఉన్నప్పుడూ, పెరిగి పెద్దవాడ్కెనప్పుడూ ప్రజలతో సంభాషిస్తాడు. ఇంకా అతను ఒక సత్పురుషుడౌతాడు." ఇది విన్న మర్యమ్ ఇలా అన్నారు: "ప్రభూ! నాకు శిశువు ఎలా జన్మిస్తుంది? నన్ను ఏ పురుషుడూ చేతితోన్కెనా తాకలేదే!" సమాధానం లభించింది: "అలానే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరినదాన్ని సృష్టిస్తాడు. ఆయన ఒక పనిని చెయ్యాలని నిర్ణయించినప్పుడు, కేవలం దానిని "అయిపో" అంటాడు. అంతే, అది అయిపోతుంది " అని దైవదూతలు తెలిపారు. తర్వాత మర్యమ్ ఆ మగ శిశువును గర్భంలో దాల్చింది. నవ మాసాలు మోశాక జీసస్‌కు జన్మనిచ్చింది. తర్వాత ఆమె ఆ బాలుడిని తీసుకొని తన జాతి వారి వద్దకు వచ్చింది. పెళ్లి కాకుండానే తల్లయిన ఆమెను వారు నిందించారు. పాపం చేశావని ఈసడించుకున్నారు. అప్పుడు మర్యమ్ తన కుమారుడివైపు చూసింది. అప్పుడు ఆ పిల్లాడు "నేను అల్లాహ్ దాసుణ్ణి. ఆయన నాకు గ్రంథాన్ని ఇచ్చాడు, నన్ను ప్రవక్తగా నియమించాడు. నేను ఎక్కడున్నా సరే, ఆయన నన్ను శుభవంతునిగా చేశాడు. నేను జీవించి ఉన్నంత కాలం నమాజును, జకాతును పాటించు అని ఆజ్ఞాపించాడు" అని పలికాడు.



# క్రిస్మస్ వేడుకలకు చర్చీలు ముస్తాబు
## - నేడు యేసుక్రీస్తు జన్మదినం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 24:** యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగను అంగరంగ వైభవంగా క్రైస్తవ సోదరులు జరుపుకునే పండుగ ఇది. క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఏసుక్రీస్తు జన్మించి దాదాపు రెండువేల సంవత్సరాలు దాటిన ఆయన కరుణామయునిగా, దయామయునిగా ఆయన క్రైస్తవుల ఆరాదనలు అందు కుంటున్నారు. డిసెంబర్ మొదటివారం నుంచి క్రైస్తవుల గృహాలలో, చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంటుంది. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకునే ఏసుక్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలోని క్రైస్తవులు సిద్ధమయ్యారు. డివిజన్ కేంద్రంలోని సీయోను చర్చి, ఆర్.సి.ఎం, బేతేలు ప్రార్థన మందిరం, హెబ్రోన్ చర్చి, గ్లోరియన్ ప్రార్థన మందిరం చర్చిలతో పాటు ఆయా మండలాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టు కుంటున్నాయి. క్రైస్తవుల్లో ప్రతి ఇంటి పైన నక్షత్రం గుర్తును పోలిన స్టార్లను క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకున్నారు. డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో 24న అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. డిసెంబర్ 25న చర్చిలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పండుగను సంబరంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు 25 క్రిస్మస్ పండుగతో ప్రారంభమై 31న ఉపవాస కూడిక లు నిర్వహించి జనవరి 1న నూతన సంవత్సర వేడుకలతో ముగుస్తాయి. **విద్యుత్ దీపాలతో అలంకరణ... సంబరంగా వేడుకలు...** క్రిస్మస్ కు పది రోజుల ముందు నుంచే క్రైస్తవులు ఇంటిపై నక్షత్రం స్టార్ ఏర్పాటు చేసుకుంటారు. చర్చిల్లో కూడా భారీ స్టార్లు, క్రిస్మస్ ట్రీలు, పశువుల పాకతో పాటు వివిధ అలంకరణలతో చర్చిలను అందంగా తీర్చిదిద్దుతారు. ఈ నేపథ్యం లో మార్కెట్లో క్రిస్మస్ ట్రీలు, స్టార్స్, శాంతాక్లాస్ డ్రెస్ లకు డిమాండ్ పెరిగింది. ఈ సంవత్సరం క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు. అలాగే బేకరీలకు కూడా క్రిస్మస్ కేక్ ల కోసం పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తున్నట్లు బేకరీ యాజమానులు తెలిపారు. **క్యారల్స్ సందడి....** ప్రతి సంవత్సరం క్రైస్తవులు డిసెంబర్ మొదటి వారం నుండి చివరి వారం వరకు ప్రతి ఇంటికి తిరుగుతూ పిల్లలకు బహుమతులు, చాకోలేట్స్ పంచుతూ సంబరంగా జరుపుకునే విధానాన్ని క్యారల్స్ సందడి అని అంటారు. అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. క్యారల్స్ సందడి వల్ల కేక్స్, స్టార్స్ కు భారీగా డిమాండ్ ఏర్పడింది. క్రీస్తు పుట్టుకను సూచించే నక్షత్ర నము నాను ఇళ్లపై అమర్చుకోని, క్రీస్తును తమ నివాసంలోకి ఆహ్వానిస్తున్నట్లుగా క్రైస్తవ సోదరులు భారీ ఎత్తున పండుగను సంబరంగా జరుపుకుంటారు. **ఏసుక్రీస్తు దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలి** అయితే ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం సంతోషంగా ఉంది. క్రైస్తవుల ఆరాధ్యుడు ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపైన ఉండాలి. ఆయన ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలి. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి ప్రభుత్వం అధికారకంగా హిందు, ముస్లిం, క్రైస్తవుల పండుగలను అధికారికంగా నిర్వహిస్తోంది. ఆయా సామాజిక వర్గాల్లోని పేదలకు అవసరమైన సాయం అందిస్తూ ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గం లోని అన్ని చర్చిలలో క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ తెలిపారు.



# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే..!



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ తప్పనిసరి. అయితే ఆ బ్రేక్‌ఫాస్ట్ ఆరోగ్యకరమైనది అయితే మరింత మంచిది. పౌష్టికాహారం దీర్ఘకాలం శక్తిని అందిస్తుంది. గంటల తరబడి మిమ్మల్ని పూర్తి శక్తితో ఉంచుతుంది. మంచి ఆహారం సాధారణంగా ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మపోషకాలను కలిగి ఉంటుంది. అందుకే ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే ఆహారం, పానీయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు మీ కడుపు, ప్రేగు, మొత్తం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే.. ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారం తినాలో కొన్ని విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, మరియు యాంటీఆక్సిడెంట్లు అవసరమైనంత మేర ఉన్న అరటిపండ్లు మంచి బ్రేక్‌ఫాస్ట్‌గా చెప్పవచ్చు. ఉదయాన్నే రెండు అరటిపండ్లు తినడం వల్ల మీ రోజును అదనపు శక్తితో ప్రారంభించవచ్చు. బ్లడ్ షుగర్ తక్కువగా ఉన్నప్పుడు అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు ఎనర్జీ బూస్టర్‌గా పనిచేస్తాయి. అదనంగా, అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. సెరోటోనిన్ మనల్ని రిలాక్స్‌గా, సంతోషంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి అల్పాహారానికి ముందు అరటిపండు తింటే మంచిదంటున్నారు నిపుణులు. ఖర్జూరం మీ రోజువారీ ఆహారంలో ఆరోగ్యకరమైన స్వీటుగా చెప్పవచ్చు. సరైన ఆరోగ్యాన్ని పొందడంలో సహాయపడే అన్ని రకాల పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఖర్జూరాలలో కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, సోడియం మొదలైన ఖనిజాలు, విటమిన్లు, బీ1, బీ2, సమృద్ధిగా ఉంటాయి. మీ రోజువారీ ఆహారంలో ఖర్జూరాలను చేర్చుకోవడం వల్ల ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ను నివారించవచ్చు. కొరోనరీ హార్ట్ డిసీజ్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ ఎ, బి,సి, ఇ, కె, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, జింక్, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు ఆపిల్స్‌లో పుష్కలంగా లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే ఎక్కువ లాభాలు పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందులో ఉండే విటమిన్ ని శరీరం త్వరగా గ్రహిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. అధిక రక్తపోటుతో బాధ పడే వారు ఖాళీ కడుపుతో ఆపిల్ తింటే చాలా మేలని అంటున్నారు. గుండె జబ్బులు వచ్చే రిస్క్ సైతం తగ్గుతుంది. అంతేకాదు, ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే మలబద్ధకం సమస్య దూరం అవుతుంది. శరీరంలో వాపులు తగ్గుతాయి. మెదడు చురుగ్గా పని చేస్తుంది. శరీరం రోజంతా యాక్టివ్‌గానూ ఉంటుంది. బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును సలాడ్ రూపంలోనూ, పచ్చిగా కూడా తినవచ్చు. లేదంటే ప్రోటీన్ షేక్స్‌లో యాడ్ చేసుకున్న సరే. మీరు కాఫీకి ప్రత్యామ్నాయంగా బాదం పాలను కూడా తాగవచ్చు. విటమిన్, ప్రోటీన్, ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్, మాంగనీస్, ఫైబర్‌తో నిండిన బాదం మీకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అవుతుంది. కానీ వాటిని రాత్రంతా నానబెట్టిన తర్వాత తినటం మంచిది. గుడ్లు సహజంగా లభించే ఇతర ఆహారాల కంటే ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఉదయాన్నే గుడ్లు తినటం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. కాబట్టి బరువు తగ్గేందుకు ఇదొక గుడ్ ఆప్షన్. గుడ్లలో ఐరన్, విటమిన్ డి, పొటాషియం, జింక్ ఉంటాయి. ఇవి మీ శక్తి స్థాయిలను పెంచుతాయి. ముఖ్య విషయం ఏంటంటే.. వీటిని మీరు ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే.



# ఆరోగ్యమే కాదు అందానికీ బొప్పాయి భేష్ అంటున్న నిపుణులు



సాధారణంగా ప్రకృతి ప్రసాదించే అన్ని పండ్లూ ఆరోగ్యానికి మంచివే. రోజుకి ఒక్క యాపిల్ పండు తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లే పనుండదు అంటారు. ఒక్క యాపిల్ మాత్రమే కాదు. ప్రకృతిలో లభించే పళ్లలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. అవి మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకు కూడా మంచి ఆరోగ్యాన్నిస్తాయి. బొప్పాయితో ఆరోగ్యం మాత్రమే కాదండోయ్.. అందానికి కూడా బొప్పాయి నెంబర్ 1 గా పనిచేస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుతం మనం బొప్పాయి వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలగురించి తెలుసుకుందాం. బాగా పండిన బొప్పాయి చర్మం, జుట్టు, రోగనిరోధక వ్యవస్థ మొత్తానికి మేలు చేస్తుంది. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సాయపడుతుంది. అలాగే కొన్ని సాధారణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. బొప్పాయి పండులో మీ చర్మాన్ని కాంతివంతంగా మార్చే శక్తి ఉంది. అందుకే బొప్పాయి పండును ఫేస్ వాష్, ఫేస్ క్రీమ్, ఫేస్ ప్యాక్, బాడీ లోషన్ వంటి చర్మ సంబంధిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. విటమిన్లు, ఖనిజాలు, ఎంజైమ్‌లు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. బొప్పాయి మన శరీరంలోని అన్ని అవయవాలకు జీవితంలోని అన్ని దశలలో ప్రయోజనకరంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు పేర్కొన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. 2013లో చేసిన ఓ అధ్యయనం ప్రకారం, విటమిన్ ఎ, బి, సి అధికంగా ఉండే బొప్పాయి మనిషి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి ప్రోటీయోలైటిక్ ఎంజైమ్‌లను, పపైన్, చైమోపాపైన్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి కడుపులో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పపైన్ ఎంజైమ్‌లో ప్రోటీన్ కరిగిపోయే గుణాలు ఉన్నాయి, ఇవి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. డెడ్ స్కిన్ సెల్స్ ను బొప్పాయి క్లియర్ చేస్తుంది. బొప్పాయిలో లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖం ముడుతలను తగ్గించడంలో సహాయపడతాయి. 2017 అధ్యయనం ప్రకారం, బొప్పాయిలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మం మృదువుగా, కాంతివంతంగా, యవ్వనంగా ఉంచడంలో ఉపయోగపడతాయి. బొప్పాయి.. చర్మంపై కాలిన గాయాలు ఇతర చర్మ వ్యాధులకు సహజ నివారణిగా పనిచేస్తుంది. బొప్పాయి చర్మానికి మంచి మాయిశ్చరైజర్ కూడా. పొడిబారిన చర్మానికి తిరిగి సహజ తేమను తిరిగి తేవడంలో సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జును మీ చర్మంపై క్రమం తప్పకుండా పూయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. దాని సహజ కాంతిని తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జు మీ ముఖానికి సహజ బ్లీచ్‌లాగా పనిచేస్తుంది. బొప్పాయి మీ చర్మపు టాన్ వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని పాపైన్ ఎంజైమ్ మొటిమల మచ్చలు లేదా నల్లబడిన మోచేతులు, మోకాళ్ల వంటి ముదురు చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

## స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!





నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హెూం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

## కొత్త బెల్లం కంటే పాత బెల్లం వెయ్యిరెట్లు మంచిదట.. మీరూ తినండి ఎన్ని లాభాలో!

తాజా బెల్లం తినడం చాలా మందికి ఇష్టం. అయితే కొత్త బెల్లం కంటే పాత బెల్లం ఎక్కువ మేలు చేస్తుందని మీకు తెలుసా..? అవును.. ఆశ్చర్యంగా అనిపించినా ఇది పోషకాహార నిపుణులు చెబుతున్న మాట. నేటి నుంచి వంటగదిలో కొత్త బెల్లానికి బదులు పాత బెల్లాన్ని వాడటం ప్రారంభించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 1 నుండి 2 సంవత్సరాల కాలంపాటు నిల్వ చేసిన బెల్లం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సుదీర్ఘ కాలంలో బెల్లంలోని యాంటీ ఆక్సిడెంట్, పోషక విలువలు పెరుగుతాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి 1 నుంచి 2 సంవత్సరాలలోపు పాత బెల్లం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని మొలాసిస్‌ను వివిధ పోషకాలను అందిస్తుంది. పాత బెల్లం దుకాణాల్లో దొరుకుతుంది. కానీ దీని ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. బెల్లం అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు బెల్లంలో పుష్కలంగా ఉంటాయి. బెల్లం మన జీర్ణక్రియను అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. బెల్లంలో అనేక రకాల ఎంజైమ్‌లు, ఫైబర్‌లు ఉంటాయి. ఇవి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. బెల్లం ఎముకల ఆరోగ్యానికి కావల్సిన ముఖ్యమైన కాల్షియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.



# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు- 1కట్ట, మిరియాల పొడి - 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

## టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వొచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

## గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్‌లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్ధతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# ఆ రంగాల్లో పెట్టుబడితో లాభాల పంట..

## దీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ

ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.



తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సీ వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి.

ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్ అనే సాంకేతికతలో పంటల ప్రతి అవసరాన్ని పొలాల్లో సెన్సార్‌లను అమర్చడం ద్వారా గుర్తించడం ద్వారా పంట దిగుబడిని 30 శాతం వరకు పెంచడానికి సహాయపడుతుంది. దీంతోపాటు కొత్తరకం విత్తనాలను అభివృద్ధి చేసే పనులు కూడా కొనసాగుతున్నాయి. బేయర్ లాంటి కంపెనీలు ఈ రంగంలో ముందుకు సాగుతున్నాయి. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడితో పెట్టుబడిదారులు అధిక లాభాలను పొందవచ్చు.

## ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి..

దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్ఘకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందు కోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం. స్థిరమైన పెరుగుదల.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది. ఫండ్ కేటాయింపులు.. ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా ధీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి. వడ్డీపై కూడా రాబడి.. మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను



విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది. ఎంపికే కీలకం.. మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

## ఎరుపు రంగు కారు నంబర్ ప్లేట్ ఎవరు వినియోగిస్తారో తెలుసా? మీకు తెలియని ఎన్నో ఆసక్తికర విషయాలు




కారు ఉంటే దానికి నంబర్ ప్లేట్ తప్పక ఉంటుంది. 'మోటార్ వెహికల్ యాక్ట్ 1988' ప్రకారం ప్రతి వాహనం నంబర్ ప్లేట్‌పై స్థానిక కార్యాలయం జారీ చేసిన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటుంది. కానీ ఈ నంబర్ ప్లేట్లన్నీ ఒకే రంగులో కాకుండా విభిన్న రంగులతో ఉంటాయి. ఒకటి నలుపు, మరొకటి పసుపు. అధికంగా కారులకు తెలుపు లేదా పసుపు రంగు ప్లేట్లు వాడతారని చాలా మందికి తెలుసు. అయితే మిగిలిన రంగుల అర్థం ఏమిటో తెలుసా? బ్లాక్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ రకమైన బ్లాక్ కలర్ బోర్డ్‌లో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ పసుపు రంగులో ఉంటుంది. నలుపురంగు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను వ్యాపారం కోసం ఉపయోగిస్తారు. వీరు అద్దె కారును కొనుగోలు చేస్తే, అది నల్ల నంబర్ ప్లేట్‌తో వస్తుంది. ఈ ప్లేట్ సాధారణంగా లగ్జరీ హెూటళ్లలో ఉపయోగిస్తుంటారు. అయితే బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాన్ని నడపడానికి డ్రైవర్ కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం లేదు. బ్లూ నంబర్ ప్లేట్లు.. విదేశీ దౌత్యవేత్తలను రవాణా చేయడానికి నీలం నంబర్ ప్లేట్‌లతో కూడిన వాహనాలు ఉపయోగిస్తారు. వాటిపై వివిధ రకాల కోడ్‌లు ఉంటాయి. ఈ కోడ్‌లు.. ఐక్యరాజ్యసమితి కోసం కాన్సులర్ కార్ప్స్ కోసం డిప్లొమాటిక్ కార్ప్స్ కోసం అని ఉంటాయి.రెడ్ నంబర్ ప్లేట్.. కార్యాలయం నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చేంత వరకు మన దేశంలో జారీ చేసే తాత్కాలిక నంబర్ ప్లేటు ఇది. ఆ సంఖ్య సాధారణంగా రెడ్ కలర్ నంబర్ ప్లేట్ బోర్డుపై ఇస్తారు. కానీ ఇలాంటి తాత్కాలిక నంబర్లకు ఒక నెల మాత్రమే చెల్లుబాటు ఉంటుంది. అయితే ప్రతి రాష్ట్రానికి తాత్కాలిక నమోదుకు సంబంధించి దాని స్వంత నియమాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఎరుపు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను రోడ్డుపైకి అనుమతించరు. గ్రీన్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉపయోగిస్తారు. ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, ఈ-రిక్షాలు, బస్సులకు ఈ రంగు నంబర్ ప్లేట్‌లతో ఉంటాయి. దానిపై తెల్ల అక్షరాలతో కారు నంబర్ రాసి ఉంటుంది. పసుపు నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ అందరికీ సుపరిచితమే. ఈ రంగు నంబర్ ప్లేట్లు వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే వాహనాలపై ఉంటాయి. టాక్సీలు, ప్రైవేట్ క్యాబ్‌లు, ట్రక్కులు, బస్సులలో పసుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. కమర్షియల్ పర్మిట్ కలిగిన వాహనాలకు పసుపు రంగులో నంబర్ ప్లేట్ ఉంటుంది. వైట్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ మనదేశంలో సర్వసాధారణం. వీటిపై నల్ల అక్షరాలతో వాహనం నంబర్ రాసి ఉంది. ఇటువంటి వాహనాలను వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తారు. సాధారణంగా కారు కొనుగోలు చేసిన వారందరికీ ఈ బోర్డు వస్తుంది. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు.. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు రక్షణ సిబ్బంది, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందినవి. వీటితో సంబంధం ఉన్న వ్యక్తులు మాత్రమే ఈ ప్రత్యేక నంబర్ ప్లేట్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తారు. అశోక స్థంభం ఉన్న రెడ్ నంబర్ ప్లేట్లు.. ఈ రకమైన నంబర్ ప్లేట్‌లను సామాన్య ప్రజలు, మంత్రులు, అధికారులు ఉపయోగించడానికి వీలులేదు. భారత రాష్ట్రపతి,ప్రతి రాష్ట్ర గవర్నర్ కార్లకు మాత్రమే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. తమ వాహనాలపై భారతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ప్రదర్శించడం దీని ప్రత్యేకత.

## బైక్ ధరతో కారు కొనేయొచ్చు.. అది కూడా ఎలక్ట్రిక్, ఎంతంటే



కారు కొనుక్కోవాలని ప్రతీ ఒక్కరి కోరిక. మధ్య తరగతి ప్రజలు కూడా ఇటీవల కార్లను వినియోగిస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇస్తుండడం, సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ కూడా పెరగడంతో చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పటికీ చాలా మంది ధర, మెయింటెనెన్స్‌కు భయపడి కారు కొనుగోలు చేయడానికి వెనకడుగు వేస్తుంటారు. అయితే ఒక హై ఎండ్ బైక్ ధరలో కారు వస్తే ఎలా ఉంటుంది. అది కూడా ఒక ఎలక్ట్రిక్. దీనిని నిజం చూసి చూపించింది ఇండోర్ రాష్ట్రానికి చెందిన వింగ్స్ ఈవీ అనే భారీ ఆటోమొబైల్ కంపెనీ. కేవలం రూ. 2 లక్షలకే ఒక బుల్లి ఎలక్ట్రిక్ కారును పరిచయం చేసింది. రాబిన్ ఈవీ పేరుతో తీసుకొస్తున్న ఈ కారును జీరో పొల్యూషన్‌తో పాటు తక్కువ ధరలో తీసుకురావడం విశేషం. ఒక పెద్ద సైజ్ బైక్‌ను పోలి ఉన్న ఈ కారు ప్రీ బుకింగ్స్ మొదలయ్యాయి. రూ. 5 వేలు ముందస్తుగా చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చు. తొలి ఏడాదిలో 3 వేల యూనిట్స్ ని విక్రయించాలన్న లక్ష్యంతో కంపెనీ ఉంది. బెంగళూరులో ఇప్పటికే 300కిపైగా టెస్ట్ డ్రైవ్‌లను నిర్వహించారు. తొలికారును 2025లో లాంచ్ చేయనున్నారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో తొలుత వీటిని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ధర తక్కువ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి రాజీ పడాల్సిన పనిలేదు. ఈ కారు బేస్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 65 కి.మీ రేంజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ విషయానికొస్తే సింగిల్ ఛార్జ్‌తో ఏకంగా 90 కి.మీలు దూసుకెళ్లొచ్చు. రోజూ ఆఫీసుతో పాటు ఇతర పనులకు వెళ్లే వారికి ఈ కార్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. పార్కింగ్ విషయంలో కూడా టెన్షన్ ఉండదు. ఈ కారు పొడవు.. ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంత ఉంటుంది. కారు ఇద్దరూ కంఫర్ట్‌గా కూర్చోవచ్చు. వెనకాల అయితే మరో చిన్న పిల్లాడు కూర్చునే అవకాశం ఉంటుంది. ఈ కారు ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది ఎలాంటి గేర్లు ఉండవు. భద్రత విషయంలో కూడా ఈ కారు ప్రాధాన్యత ఇచ్చింది. సీట్ బెల్ట్, ఆడియో అలర్ట్స్, సేఫ్టీ వాయిలేషన్ అలర్ట్ వంటి అధునాతన ఫీచర్లను అందించారు. ఇక ఈ కారును మొత్తం మూడు వేరియంట్స్‌లో తీసుకొస్తున్నారు. ఈ కారు బేస్ వేరియంట్ రాబిన్ ఈవీ 'ఈ' వేరియంట్ ధర రూ. 1,99,000గా ఉండనుంది. ఇందులో ఏసీ ఉండదు. ఇక మరో వేరియంట్ 'ఎస్' ధర రూ. 2,49,000గా ఉండనుంది. ఇందులో కేవలం బ్లోయర్ మాత్రమే ఉంటుంది. ఇక టాప్ వేరియంట్ 'ఎక్స్' ధరను రూ. 2,99,000గా నిర్ణయించారు. ఇందులో ఏసీతో పాటు మరికొన్ని ఫీచర్స్ అందించనున్నారు.


# వ్యాపారం

## వాళ్ల జీతాల్లో కోత.. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా పేటీఎం కీలక నిర్ణయం..




ఫిన్‌టెక్ కంపెనీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందుకోసం ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో ఇటీవల వార్షిక సర్వసభ్య సమావేశం కి ముందు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు (గౌరవ వేతనం లేదా జీతం) తగ్గించాలని కంపెనీ ప్రతిపాదించింది. స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారంలో, మాతృ సంస్థ 97 కమ్యూనికేషన్స్, దాని బోర్డు డైరెక్టర్ల జీతాన్ని సవరించే పనిలో ఉన్నట్లు తెలిపింది. కంపెనీ12 సెప్టెంబర్ 2024న జరగనుంది. దీనికి ముందు కంపెనీ బోర్డు ఈ ప్రతిపాదనపై చర్చించాలని నిర్ణయించింది. సుపరిపాలనకు కట్టుబడిన పేటీఎం.. ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అందువల్ల, బోర్డు సభ్యుల జీతం కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది. దీనిపై సమయంలో వాటాదారుల అనుమతి కూడా తీసుకుంటుంది. సవరించిన జీతాన్ని, ప్రతి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు గరిష్టంగా రూ. 48 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతిపాదించింది. ఇందులో రూ.20 లక్షల ఫిక్స్‌డ్ కాంపోనెంట్ ఉంటుంది. కొత్తగా సవరించిన జీతం ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తుంది. మార్కెట్‌లోని ఇతర కంపెనీలను పరిశీలించిన తర్వాతే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మార్కెట్‌లోని ఇతర సారూప్య రంగాలకు చెందిన కంపెనీల వేతన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త జీతాల నిర్మాణం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ అశిత్ రంజిత్ లీలానీ వార్షిక వేతనం రూ.1.65 కోట్లు, గోపాల్ సముద్రం శ్రీనివాసరాఘవన్ సుందరరాజన్ వార్షిక వేతనం రూ.2.07 కోట్లుగా ఉంది.

## ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. చిన్న రుణాలు.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు.. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. క్రెడిట్ కార్డులు.. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. క్రెడిట్ నివేదిక. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి. పెట్టుబడులు.. జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.



# నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్

## రొమాంటిక్ ఫొటోలు షేక్ చేసిన ఇనయ

తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్లు వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు. నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హోటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్ధిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్. పెళ్లా.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్న పిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళ్లు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?





# ప్రేక్షకుల ముందుకు మాక్స్‌తో రాబోతున్న కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన

ఈగ ఫేం, కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్. విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజ సేవకుడే.. మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.



# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడి అరెస్టు

పుష్ప-2 రిలీజ్ సందర్భంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణకు అల్లు అర్జున్ హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటలు సాగిన ఈ విచారణ ముగిసినట్లు తెలుస్తుంది. అలాగే విచారణ అనంతరం సంధ్య థియేటర్ ఘటనపై సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడైన ఆంటోనీ బౌన్సర్లకి ఆర్గనైజర్‌గా పనిచేస్తాడని సమాచారం.



# మోహన్‌బాబు దుబాయ్ వెళ్లింది నిజమేనా...?

మంచు ఫ్యామిలీల్లో వివాదాలు పోలీసు కేసులు, సమన్లు నేపథ్యంలో మోహన్ బాబు దుబాయ్ వెళ్లిపోయినట్లుగా సమాచారం. ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడం, కోర్టు ఇచ్చిన రిలీఫ్ మంగళవారంతో ముగియనున్న తరుణంలో ఆయన ముందు జాగ్రత్తగా దుబాయ్ వెళ్లినట్లుగా ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో హైకోర్టు పోలీసులు ఇచ్చిన నోటీసుపై 24వ తేదీ వరకూ స్టే ఇచ్చింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం లేదు. ఆయన ముందస్తు బెయిల్ తిరస్కరింతడంతో అరెస్టు నుంచి రక్షణ కల్పించే అవకాశాలు లేవు. మోహన్ బాబు ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన తన వద్ద ఉన్న గన్‌లను పోలీసులకు సరెండర్ చేశారు. కానీ హత్యాయత్నం కేసు మాత్రం బలంగా నిలబడింది. పోలీసులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ పరమైన సమస్యల్లో కేసులు నమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. అందుకే ఇప్పటి వరకూ వారి కుటుంబ గొడవల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేయలేదు. కానీ మీడియా ప్రతినిధి పై దాడి కేసు మాత్రం ఆయనకు సమస్యగా మారింది. పోలీసులు ఎప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తారోనని భయంతో అందుబాటులో లేరని తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లారని.. సన్నిహితులు చెబుతున్నారు. దుబాయ్ వెళ్లి వచ్చారని, పోలీసులకు అందుబాటులో ఉంటారని ఆయన తరఫు లాయర్లు చెబుతున్నారు. అరెస్టు ముప్పు ఉంటే మాత్రం తదుపరి న్యాయపరమైన అవకాశాలను ఉపయోగించుకునే వరకూ ఆయన బయటకు వచ్చే అవకాశం లేదు. ఆయన ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి మరో తప్పు చేశారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.




# బాలకృష్ణతో సందడి చేసిన వెంకటేశ్

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.


# మరోసారి కెమెరాకు చిక్కిన విజయదేవరకొండ, రష్మిక

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళుతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.



# 27న ఓటీటీలోకి ఆర్ఆర్ఆర్ డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com